తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక :295 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఫిబ్రవరి 02, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur





## దేశమంటే మట్టి కాదోయ్..
# దేశమంటే మనుషులోయ్

● గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్ ● రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన ● వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ ● చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ● రైతుల కోసం మరో కొత్త పథకం ● కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా ● 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ● అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ ● సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ● 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత ● వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):** వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబడులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్‌లో నిధులు వివరాలు 2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు
# తీవ్ర అన్యాయం

● మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
● ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
● ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
● పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు వివరాలు 2లో

## బిజెపితో సిఎం రేవంత్
# చీకటి ఒప్పందం

☛బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
☛తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
☛బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్



**హైదరాబాద్,1(తెలుగు వెలుగు):** జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ వివరాలు 2లో



## తెలంగాణకు గాడిద గుడ్డు
# కేటాయింపు

☛బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
☛నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

# ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలపై చర్చ ఏదీ

☛పదేల్లుగా పన్నుల రూపంలో రూ.54.18 లక్షల కోట్ల దోపిడీ
☛బడ్జెట్ తీరుపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

## మధ్య తరగతి ప్రజల
# డ్రీమ్ బడ్జెట్

☛పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
☛వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
☛కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్దిని వివరించారు. ‘ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి వివరాలు 2లో

# దండకారణ్యంలో మరోమారు కాల్పులు

☛ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోల హతం

**రాయపూర్, 1(తెలుగు వెలుగు):** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు



వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని వివరాలు 2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు
# తీరని అన్యాయం

☛ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
☛మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. ‘రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో



తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు‘ అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




## సమగ్ర కుటుంబ సర్వే త్వరలోనే కీలక నిర్ణయం మంత్రి పొన్నం ప్రభాకర్...

**హైదరాబాద్,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల సర్వే లో శాసన సభ లో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకొని ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రక్రియ పూర్తి జరిగింది,దాని కార్యరూపం దాల్చడానికి సంబంధించి ఉదయం నుండి ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, సహచర మంత్రులం కూర్చొని దానిపై చర్చించడం జరిగింది వర్గీకరణ పై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్ పై డిస్కస్ చేయడం జరిగిందని, రేపు రెండవ తారీఖు ,మూడవ తారీఖు బీసీ కుల సర్వేకి సంబంధించిన సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది 5న సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ముందు పెట్టడం జరుగుతుందని,తరువాత సభలో చర్చకు పెట్టడం ద్వారా ట్రాన్స్పన్సీ గా ప్రజాస్వామిక విధానాన్ని ముందుకు తీసుకుపోతం మా నాయకుడు ఉద్దేశ్యం మా పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు..మొదటి సారి ఈ రాష్ట్రంలో జరుగుతుంది.దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలి,అన్నిరకాల అంశాలు చర్చించడం జరిగింది.రేపు ,ఎల్లుండి సబ్ కమిటీ కూర్చొని కుల సర్వే నివేదిక పై చర్చించడం జరుగుతుంది, అనంతరం శాసన సభలో సమావేశం జరుగుతుంది.

## ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలపై చర్చ ఏదీ

- పదేల్లుగా పన్నుల రూపంలో రూ.54.18 లక్షల కోట్ల దోపిడీ
- బడ్జెట్ తీరుపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):**యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ బ్జడెట్ ప్రజలను మోసం చేసేలా ఉందని వ్యాఖ్యానించారు. భాజపా తీరు 'అనేక పాపాలు చేసిన తర్వాత.. భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు. 'గత పదేళ్లల్లో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసింది. ఇప్పుడు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చింది. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని చెబుతున్నారు. దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే.. మోదీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయ పడుతోందని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'ఈ బడ్జెట్‌లో యువత ప్రస్తావనే లేదని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని చెప్పిన మోదీ.. వాళ్లకు కూడా మొండి చేయి చూపించారని ఖర్గే విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం.. ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. 'దళితులు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాల వారి పిల్లలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన లేదు. ప్రైవేటు పెట్టుబడుల్ని పెంచేందు ఎలాంటి చర్యలు లేవు. ఎగుమతులు, పన్ను శ్లాబుల వివరాలను హైలెట్ చేయడం ద్వారా తమ వైఫల్యాలను కేంద్రం ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నం చేసింది' అని ఖర్గే విమర్శించారు. కేంద్ర బడ్జెపై ఆర్థికశాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం స్పందించారు. చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యానికి మించి ఉన్నాయని వ్యాఖ్యానించారు. ' తాజా బ్జడెట్‌లో కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా చేర్చారు. కానీ, అందులో చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యాన్ని మించి ఉన్నాయి' అని చిదంబరం మీడియాతో అన్నారు. 'పన్ను చెల్లించే మధ్య తరగతి ప్రజలను, బిహార్ ఓటర్లను బ్జడెట్ ఆకర్షించింది. ఈ బ్జడెట్‌తో ఉద్యోగులు సంతోషంగా ఉంటారు. ప్రజా కార్యకలాపాల నిర్వహణ కష్టతరమవుతుంది' అని చిదంబరం పేర్కొన్నారు. చిదంబరం గతంలో పలుమార్లు ఆర్థిక మంత్రిగా సేవలందించిన విషయం తెలిసిందే.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.కున్నారు.

## దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్‌ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే్ ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్రంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

- బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):** తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.

## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ధి తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ధి చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ధి పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్‌ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి డీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్

- రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం



**హైదరాబాద్,ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

## మెడికల్ క్యాంపు ప్రారంభించిన నల్లమిల్లి



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి కుతుకులూరులో నారాయణ రెడ్డి పివిఆర్ ఆసుపత్రి (మండపేట) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమ తులసి,తాడి గంగి రెడ్డి, పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాల బహుకరణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు IIT -JEE/NEET/OLYMPIAD-JANUARY–25 పాఠశాల స్థాయి పరీక్ష ఫలితాలలో తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన ర్యాంకర్స్ కు స్థానిక సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అందజేసినారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ IIT – JEE/NEET/OLYMPIAD పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నందుకు అభినందించారు. భవిష్యత్తులో కూడా పాఠశాలలో అన్ని పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణిత , వైస్ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ గారు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మకం దారుడికి ఐదేళ్లు జైలు శిక్ష..

**- రూ. 25 వేల జరిమానా**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 2009లో ఐదు కిలోల గంజాయి అమ్మకాలు చేపడుతు పట్టుబడిన మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్ కేసులో శుక్రవారం సంగారెడ్డి పస్టుకాస్ అడిషనల్ జి ల్లా సేషన్ కోర్టు న్యాయమూర్తి కె. జయంతీ ఐదేళ్లు జైలు శిక్ష, రూ. 25 వేలజరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే...2009 సంగారెడ్డి నవాబ్‌గడ్డ ప్రాంతంలో రౌడీ షీటర్‌గా ఉంటు గంజాయి అమ్మకాలు చేపడుతున్న మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్‌ను సంగారెడ్డి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ (సీఐ) మధ్నాబాబు ఐదు కిలోల గంజాయితో పట్టుకున్నారు. సీఐ మధ్నాబాబు చార్జీ షీట్ వేయడం, కేసును స్వయంగా విచారించడంతో నిందితుడికి శిక్ష పడింది.అప్పటి సంగారెడ్డి సీఐ మధు బాబు ఇప్పుడు ధూల్‌పేట్ ఎస్‌హెచ్‌ఓగా పని చేస్తున్నారు.సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి నమోదు చేసిన మూడు కేసుల్లో శిక్షలు పడడం గమర్హం.శిక్ష పడిన బిలాల్‌ను కోర్టు కానిస్టేబుల్ సి.హెచ్.రాములు బిలాల్‌ను జైలుకు తరలించారు.గంజాయి అమ్మకాలు చేపట్టిన వ్యక్తి ఐదేళ్లు శిక్షపడే విధంగా చార్జీ షీట్‌ను తయారు చేసిన సీఐ మధ్నాబాబును ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## వైభవంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు..

**● సామూహిక కుంకుమార్చనలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు..**



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ భక్త మార్కండేయ మందిరంలో మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో శనివారం నాడు మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలీలు ఉదయం నుంచి మార్కండేయ స్వామికి పూజలు అభిషేకాలు నిర్వహించటం తో పాటు ఆంజనేయస్వామికి చంద్రం పెట్టి భక్తిశ్రద్ధలతో మార్కండేయని మొక్కుకున్నారు.. పురోహితుడు మహేష్ శర్మ అద్వర్యం లో సామూహిక కుంకుమార్చన లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. మార్కండేయ మందిరం అంతా భక్తులతో ఆధ్యాత్మిక శోభిత సంతరించుకుంది.. దర్శనానికి వచ్చిన భక్తులకు గుజ్జరి కనకరాజు స్వప్న దంపతుల ఆధ్వర్యంలో అన్నదాత వితరణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులం అధ్యక్షులు వడిచర్ల మల్లేశం.గుజ్జరి శ్రీనివాస్. అనిల్.కృష్ణమూర్తి. సుధీర్. లింగమేష్ నవీన్. గుజ్జరి నారాయణ. పెంటయ్య సత్యం. సంగమేశ్వర్. లక్ష్మణ్. నర్సింలు రమేష్. స్వామి. తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చే బడ్జెట్: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజకమైన బడ్జెట్ అని ముఖ్యంగా రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ దేశంలో గత పదేళ్లుగా అమలు చేస్తున్న సంస్కరణల ఫలితం ఈ రోజున కనిపిస్తుందని చెప్పారు. రైతులను ప్రోత్సహించే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి బడ్జెట్ తో సంబంధం లేకుండా ఇప్పటికే దాదాపు 3 లక్షల కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం ద్వారా 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. అదేవిధంగా విద్యుత్ ఉత్పాదనకు సంబంధించి కానీ ఇతర రంగాలకు సంబంధించి గాని పెద్ద ఎత్తున సంస్కరణలు తీసుకుని రావడానికి నిర్మల సీతారామన్ ప్రజారంజకమైన బడ్జెట్ పార్లమెంట్లో ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆమెకు ప్రధానమంత్రికి ఏపీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు.

## కూకట్పల్లిలో బిజెపి పటిష్టానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ శక్తివంచనతో కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కూకట్ పల్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు సి. హెచ్ నర్సింగ్ రావు,శ్రీలత ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన సందర్భంగా శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు వారిరువురిని సన్మానించి పార్టీలోకి ఆహ్వానిస్తూ అభినందించారు. పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని పార్టీని మరింత పటిష్టం చేసి,అధికారంలోకి వచ్చే విధంగా అందరం సమిష్టిగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాకయ్య, పిట్ల మనోహర్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నాగరాజు, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుదాశివపేటలో మార్కండేయ జయంతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మార్కండేయ జయంతి సందర్భంగా లోపలి కోటలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ ఆధ్వర్యంలో లోపలి కోట హనుమాన్ మందిరం నుండి మార్కండేయ మందిరం వరకు మహిళలు సామూహిక కళాశాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్కండేయ జయంతి సందర్భంగా కళాశాల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆ మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ నాగారం నర్సింలు గుణాల సత్యం కోల సురేష్ మునిపల్లి మనోహర్ గజం సురేష్ నాగారం పెంటయ్య పోలా మనోహర్ వెంకటేశం పద్మ గణేష్ విశ్వనాథం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్కార్ విద్యాలయంలో ఘనంగా ట్రెడిషనల్ డే..



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** శనివారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని సంస్కార్ విద్యాలయంలో ఘనంగా ట్రెడిషనల్ డే ను నిర్వహించారు.. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో సందడి చేశారు.. చీరలు, లంగా వోణీలు పట్టు పంచలు ధరించిన విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి.. విద్యార్థి, విద్యార్థినిలు, బతుకమ్మ కోలాటం ,ఆటపాటలతో హోరెత్తించారు.. పట్టు వస్త్రాలు ధరించి విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ సాంప్రదాయ దుస్తులను ధరించి విద్యార్థులతో కలసి ర్యాంప్ వాక్ నిర్వహించారు.. అనంతరం మాట్లాడుతూ సంస్కార్ విద్యాలయంలో ప్రతి సంవత్సరం భారతీయ సంస్కృతి నీ ప్రతిబింబించేలా సాంప్రదాయ దినోత్సవాన్ని జరుపుతున్న విద్యాలయ యాజమాన్యాన్ని అభినందించారు.. యస్ జి సి విద్యార్థులు అతిథులకు పర్యావరణం ఆవశ్యకత ను వివరించి మొక్కలను అందించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరప్ప.. నాయకులు మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్, రాయిని మధు సూదన్, నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, విగ్రం రాజన్ గౌడ్, బండల శ్రావణ్.. పాఠశాల కరస్పాండెంట్ సీతారామరావు దేశ్పాండే.. అధ్యాపక బృందం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యంగా విధులు నిర్వర్తించాలి


**● సింగరేణి కార్పొరేట్ సివిల్ అధికారి పి.రాజశేఖర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):** ప్రతీకార్మి కుడు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సింగరేణి డివైజియం కార్పొరేట్ సివిల్ అధికారి పి.రాజశేఖర్ అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ రైటర్ బస్తీలోని సివిక్ విభాగంలో కాంటాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న సాంబయ్య అనే కార్మికుడి పదవి విరమణ సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో శనివారం సింగరేణి సివిల్ విభాగం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేట్ డివైజియం సివిల్ రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ సాంబయ్య 20 సంవత్సరాల కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని అందరితో కలిసిమెలిసి పని చేశాడని తోటి కార్మికులతో అధికారులతో గౌరవంగా ఉన్నాడని కొనియాడారు. సాంబయ్య లాగా ప్రతీ కార్మికుడు కూడా క్రమశిక్షణ నిబద్ధతతో తమకు అప్పగించిన విధులను చేయడమే సాంబయ్యకు ఇస్తున్న పదవీ విరమణ కానుకగా భావించాలన్నారు.ఏకార్మికుడికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన తన దృష్టికి తేవాలని ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో అండగా ఉంటానని కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా అని పేర్కొన్నారు. కార్మికులు కూడా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ప్రమాదాలు జరగకుండా తమకు కేటాయించిన పలను నిర్వహించాలని అన్నారు. కాంట్రాక్టర్లు విధిగా ఏడో తారీఖు లోపు ప్రతి కార్మికుడికి వేతనాలు చెల్లించాలని కార్మికులకు అన్ని రక్షణ సదుపాయాలు కల్పించాలన్నారు. ఇలా సింగరేణి ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికుల్ని పదవి విరమణ సందర్భంగా సన్మానించుకోవడం మంచి పరిణామం అని సింగరేణిలో ఇప్పటివరకు ఇలా ఎక్కడ సింగరేణి ఆధ్వర్యంలో సన్మానించుకోవడం జరగలేదని దీనిని కొనసాగించాలని ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని డీజీఎం సివిల్ పి రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు సాంబశివరావు(జెటిఓ)ఎస్కే కాజా కాంట్రాక్టర్లు శ్రీనివాస్ రమేష్ కాంట్రాక్ట్ సూపర్వైజర్లు బంగారి లక్ష్మణ్ ఎస్కే గౌస్ పాషా ఐ ఎఫ్ టి యు నాయకులు ఎన్.సంజీవ్ నాగలక్ష్మి సంధ్య కళ్యాణి కృష్ణ నరసింహ భగవాన్ రామకృష్ణ పోశం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు ప్రక్రియను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డ్ ఆఫీస్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతనంగా స్వకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలన లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మరియు ఇంతకు ముందు దరఖాస్తు చేసుకుని ఆన్ లైన్ లో పేరు రానివారు శంషిగుడా వార్డ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల కోసం నమోదు చేసుకోవాలని తెలియచేసారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని, అధికారి మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే చేసుకుని, ఫోటో తీసుకుంటే సర్వే ప్రక్రియ ముగిసినట్లే అని అట్టివారు మరల వార్డ్ ఆఫీస్ కు వెళ్లే అవసరం లేదని అన్నారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ కాబట్టి ప్రజలందరూ సమన్వనం పాటించ్చి అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ అడ్మిన్ శ్రీనివాస్, సి.ఓ ముస్తఫా, ఆపరేటర్ ప్రభావతి, బిల్ కలెక్టర్ కుమార్, నాయకులు గుడ్ల శ్రీనివాస్, రాజుగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# పాపి రెడ్డి నగర్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం...

**● ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పాపిరెడ్డి నగర్ లో సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శుక్రవారం జరుగబోయే సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ ఒకటి (1) పులి గుర్తుపై ఓటు వేయాలని ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమములో పాపిరెడ్డి నగర్ కు చెందిన అన్ని పార్టీలకు సంబంధించిన నేతలు మహా కూటమిగా ఏర్పడి గత మాజీ అధ్యక్షుడు గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ పై దాదాపుగా 30 లక్షలకు పైగా డబ్బులు వసూళ్లు చేసి సొసైటీ లో ఒక్క రూపాయి కూడా లేకుండా దోపిడి జరిగిందని కాలనీవాసుల దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి వ్యక్తి దోపిడీని ఆపాలంటే ఈ మాజీ అధ్యక్షుడిని మరో సారి గెలవకుండా వొడకొట్టడం ఒక్కటే మార్గమని పలువురు నేతలు పేర్కొన్నారు. చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి దోపిడి రాజ్యానికి అడ్డు కట్ట వేయాలని కేశిరెడ్డి హన్మంతు రెడ్డి, ఏసీరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణ రెడ్డి,మాయ రాజయ్య పర్వతాలు యాదవ్, టీ వీ పద్మ, కరుణ శ్రీ,పద్మ మరియు పలువురు నాయకులు పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంటు ఆధ్యుడే మాజీ అధ్యక్షుడు అతను నెల నెలా వాటర్ ప్లాంటు నిర్వాహకుల వద్ద డబ్బులు తీసుకునే వాడని, ప్లాంట్ పెట్టుకోవాడానికి లెటరు ప్యాడ్ కూడా వ్రాసి ఇచ్చారని కూడా సదరు వాటర్ ప్లాంటు నిర్వాహకులు బస్తీలో ప్రతీ ఇంటికి కర పత్రాలు కూడా పంచడం కూడా జరిగింది. ఈ మాజీ కడిగిన ఆణిముత్యం ఐతే ఎందుకు నిరూపించుకోలేకపోయాడు. ఈ మాజికి చెప్పుకోవడానికి ఏమీ లేక ఈ రకంగా బస్తి వాసులను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు కానీ కాలనీలో ఇప్పుడు ఇతనిని నమ్మడానికి ఎవరు లేరని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి,దొడ్ల రామి రెడ్డి,సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,మాయ బాల నరసయ్య,ఎడ్ల సంపత్ రెడ్డి,తడికల రాజీ రెడ్డి,వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కిరెడ్డి,చర్ల సత్యనారాయణ రెడ్డి,మల్లేశ్ యాదవ్,శ్రీ కాంత్,రాజనర్సింహ రెడ్డి,శరత్ రెడ్డి,వీరన్న,రొండ్ల రవీందర్ రెడ్డి,సునీల్,సాయి బాబా,వెంకటేశ్వర రెడ్డి,రమేష్ గుప్త,దొడ్ల సాయి రెడ్డి,మోహన్ రెడ్డి,తిరుపతి రెడ్డి,స్వామి,రాజిరెడ్డి,యాదగిరి వడ్డెర,రో0డ్ల మహేందర్ రెడ్డి,మల్లికార్జున్,వెంకట్ రెడ్డి,లక్ష్మణ్ మెస్త్రీ,జైపాల్ రెడ్డి,ఇంద్ర సేనా రెడ్డి,రాములు,మల్లారెడ్డి,భాస్కర్, పాండు,శ్రీనివాస్ రెడ్డి,వినోద్,కర్నాకర్ రెడ్డి,వెంకటేష్,స్వామి,నాగరాజు,రవి,శేఖర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,నర్సింహులు,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,రవి,సుదర్శన్,రాజేందర్, భూ లక్ష్మి,మంజుల,కృష్ణా రెడ్డి,బుచ్చి రెడ్డి,భాస్కర్,ప్రకాష్,శివ గుప్త,సోమి రెడ్డి,రాజు మరియు ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ తూర్పు రాష్ట్రాలకు వెళ్లిందని దక్షిణాది రాష్ట్రాల వైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చూడలేదు: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపుతుంది. రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుంది... తెలంగాణ ఎంపీలు ఏం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు సమాధానం చెప్పాలి. తెలంగాణ లోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు లేవు .పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాధి కల్పన కోసం చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదు. విద్యా, ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు.... కానీ వాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం లేదు.

## శంకర్‌పల్లి ఎస్సీ బాలికల వసతి గృహంలో వాటర్ ప్లాంట్‌ను బాగు చేయించండి: వసతి గృహ సంక్షేమ అధికారి పి జయప్రద




**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 01,తెలుగు వెలుగు :** శంకర్‌పల్లిలోని దళిత అభివృద్ధి శాఖ బాలికల వసతి గృహంలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థినిలు ఉంటారు. ప్రస్తుతం 113 మంది విద్యార్థినులకు గాను 98 మంది విద్యార్థినులు వసతి గృహంలో ఉంటారు. వసతి గృహంలో ఉన్న వాటర్ ప్లాంట్ కొన్ని నెలల నుండి పని చేయడం లేదు. వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయించండని వసతి గృహ సంక్షేమ అధికారి పి జయప్రద అధికారులను, ప్రజా ప్రతినిధులను, దాతలను కోరారు. మిషన్ భగీరథ నీటిని విద్యార్థులకు అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఒక్కోసారి బబుల్స్ ద్వారా మంచి నీటిని తెప్పించి విద్యార్థులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన కంగ్టి మండల విద్యాధికారి రహీమొద్దీన్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 01:** అపార్ జనరేషన్ ఐడి గురించి శనివారం కంగ్టి మండల విద్యాధికారి ఎండీ రహీమొద్దీన్ తడ్కల్ కాంప్లెక్స్ పరిధిలోని ఘన్ పూర్, తడ్కల్, ముర్కుంజాల్, వాగ్దేవి విద్యాలయం, శ్రీసాయి మెమోరియల్ పాఠశాలలను సందర్శించడం జరిగింది. విద్యార్థుల నమోదు, హాజరు పరిశీలించారు. అలాగే పాఠశాలలో ఉన్నా అడ్మిషన్ రిజిస్టర్ మరియు ఇతర రికార్డులు, రిజిస్టర్లను మండల విద్యాధికారి రహీమొద్దీన్ పరిశీలించడం జరిగింది. మండల విద్యాధికారి ఎండీ రహీమొద్దీన్ మరియు తడ్కల్ కాంప్లెక్స్ సిఆర్పి ఎన్ తులసిరామ్ పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు టాటా ఏస్ వాహనంలో నుండి జారిపడి బాలిక మృతి



**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లాగొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం రవీందర్ లత దంపతుల కుమార్తె పురాణం స్పందన (6) అనే పాప చిల్వకో దూరు ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతుంది అయితే ఎప్పటిలాగానే శనివారం రోజున పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా గోవింద్ పల్లె వద్ద ప్రమాదవశాత్తు టాటా మ్యాజిక్ వాహనం లోంచి కిందపడి తీవ్ర గాయాలైన చిన్నారిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే పాప మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## స్వాతంత్ర్యం నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల, పేద ప్రజల పక్షమే: బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్వాతంత్ర్యం నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల, పేద ప్రజల పక్షమేనని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ పేర్కొన్నారు. ఈనెల 7న నగరంలో జరగనున్న మందే మాదిగల గుండె చప్పుడు, లక్ష డప్పులు కోటి గొంతుకలు కార్యక్రమానికి సన్నాహక సమావేశం శనివారం మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్ లో మాదిగ సోదరులు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుండో అనుకూలంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఈ వర్గీకరణ నిర్వహించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. వచ్చే శుక్రవారం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, రఘు, తూము సంతోష్ , చున్నుపాష, శివ చౌదరి, అశోక్ ,నయీమ్, మోసిన్, సచిన్ ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: మాదిగ సామాజిక వర్గం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 తెలుగు వెలుగు :**ఫిబ్రవరి 7 న హైదరాబాద్ నగరంలో జరగనున్న లక్ష డప్పులు వెల గొంతుల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పార్టీలకు సంఘాలకు అతీతంగా విజయవంతం చేయాలని మాదిగ సామాజిక వర్గ యువకులకు పిలుపునిస్తున్నట్టు వికారాబాద్ క్లబ్ ఫంక్షనల్ లో నిర్వహించిన సమావేశంలో నాయకులు మంచన్ పల్లి సురేష్ తెలిపారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధ్యం కానున్న తరుణంలో ప్రతి ఒక్క మాదిగ సామాజిక వర్గం చెందిన వ్యక్తి ఆ విజయంలో పాలు పంచుకోవాలని మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరు భుజాన డప్పు వేసుకోని కార్యక్రమంలో పాల్గొనాలి అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు పదవులకు లొంగకుండా వర్గీకరణ ఏకైక లక్ష్యంగా అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన ఘనత కృష్ణన్నది అని అలాంటి వ్యక్తికి మనమంతా బాసటగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి ఆనంద్,మొరంగపల్లి కృష్ణ, జైపాల్,మాణిక్యం,ఆనంద్, తాండ్ర ప్రవీణ్, గోవర్ధన్, యాదయ్య, కృష్ణ, రవి, అమర్, వెంకటేష్, భాస్కర్, సురేందర్,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ: ప్రిన్సిపల్ బ్యూలా



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు న్యూస్ ఫిబ్రవరి 01:** బంట్వారంమండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మోడల్ స్కూల్లో 2025-2026. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంబ "మైందని ప్రిన్సిపల్ బ్యూలా శనివారం రోజు ఒక్క ప్రకటనలో తెలిపారు. 6 తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కోరుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈనెల 6 నుంచి 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 3 నుంచి హాల్ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు

## బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నది

**● ఆపరేషన్ స్మైల్ - ఎక్స్ ఐ ద్వారా 151 మంది బాలకార్మికుల విముక్తి**

**● బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి: జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 తెలుగు వెలుగు** :బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ - ఎక్స్ ఐ విడుతలో జిల్లా వ్యాప్తంగా 151 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలపడం జరిగింది. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ - ఎక్స్ ఐ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 151 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 139 మంది బాలలు ,12 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. 151 మందిలో 42(37-బాయ్స్, 05- గర్ల్స్ ) మంది ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నారు. 151 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 19 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ - ఎక్స్ ఐ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## బిఆర్ఎస్ ఎంపీలు లేనందునే కేంద్ర బడ్జెట్‌లో మరోసారి తెలంగాణకు అన్యాయం

**● దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం దగా**

**● బంట్వారం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 తెలుగు వెలుగు:**పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని బంట్వారం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అల్లపురం శ్రీనివాస్ విమర్శించారు. శ నివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో కేంద్ర బడ్జెట్ ప్రకటించడం తో అయన అసహనం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ తూర్పు రాష్ట్రాలకు వెళ్లిందని దక్షిణాది రాష్ట్రాల వైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చూడలేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపుతుందని, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు లేవని ఆరోపించారు. రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఏం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ , బిజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాధి కల్పన కోసం చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు , కానీ పరిశ్రమలకు బడ్జెట్ లో కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదని, విద్యా, ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు, కానీ వాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ లో తీవ్ర అన్యాయానికి గురవడమే కాకుండా అభివృద్ధి తిరోగమన దిశగా వెళుతుందన్నారు.

# ఎస్సీ నియోజకవర్గంలో దళిత అధికారికి అవమానం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 తెలుగు వెలుగు:**వికారాబాద్ జిల్లా, ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ నియోజకవర్గం అయినా వికారాబాద్ లో ఓ దళిత అధికారికి అవమానం జరిగింది. ఈ నియోజకవర్గం నుండి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు. దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టి, ఉన్నతాధికారులు కావాలనే ఆయన పేరును తొలగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికారి కూడా మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో కంప్యూటర్ డిజైనింగ్ లోనూ ఆయన పేరు ఉన్నప్పటికీ, శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని విమర్శిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. డివిజనల్



ఇంజనీర్ కార్యాలయంలో ఉన్నటువంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయ సమాచారం. ఈ పూర్వ రంగంలోనే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారని చర్చనీయాంశం అయింది. దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు, విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు, ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ





చెప్పాలని, అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్ కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. దీంతోపాటు ఆ శిలాఫలకాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నారాయణ పూర్‌లో విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 తెలుగు వెలుగు :** వికారాబాద్ మండలం నారాయన్ పూర్ లో రూ. 2.43 కోట్లతో నూతన 33/11kv సబ్ స్టేషన్, వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో రూ. 3.13 కోట్ల అంచనా విలువతో నూతన 33/11kv విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం రూ. 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన టీజీస్పడీసీల్ సంస్థ ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీవో వాసు చంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

- రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి రవాణా జరగాలి
- 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- నాణ్యత రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):**పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని అన్నారు. కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్)రవి ప్రసాద్, జీఎం(సీపీపీ)మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7 న హైదరాబాద్ నగరంలో జరగనున్న లక్షల లక్షల డప్పులు, వేల గొంతులు కార్యక్రమాని విజయవంతం చేయండి



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు న్యూస్ ఫిబ్రవరి 01 :** బంట్వారం లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పార్టీలకు మరియు సంఘాలకు అతీతంగా విజయవంతం చేయాలని మాదిగ సామాజిక వర్గ యువకులకు పిలుపునిస్తున్నట్టు వికారాబాద్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో నాయకులు మంచన్‌బిపల్లిబిసురేష్ తెలిపారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధ్యం కానున్న తరుణంలో ప్రతి ఒక్క మాదిగ సామాజిక వర్గం చెందిన వ్యక్తి ఆ విజయంలో పాలు పంచుకోవాలని మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతివేక్తి భుజాన డప్పు వేసుకోని కార్యక్రమంలో పాల్గొనాలి అన్నారు. ఎలాంటి అపోహాలకు తావివ్వకుండా ఎవరి వాటా వాళ్ల సమానంగా పంచుకొని అన్నదమ్ముళ్ల కలిసుందాం అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు పదవులకు లొంగకుండా వర్గీకరణ ఏకైక లక్ష్యంగా అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన ఘనత కృష్ణన్న గారిది అని అలాంటి వ్యక్తికి మనమంతా బాసటగా నిలవాలని అన్ని వర్గాల నుంచి మద్దతు కూడా కడుతున్న వ్యక్తి అన్నగారు అని తెలిపారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

- జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 1(తెలుగు వెలుగు):**బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం పోస్ట్మెట్రిక్ బాలికల ఎస్టి హాస్టల్లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, వెల్ఫేర్ ఆఫీసర్ తార పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దత్తత గ్రామ అభివృద్ధికి శ్రీకారం

**- నిధుల మంజూరుపై హర్షం: కావలి గోవింద్, కాంగ్రెస్ నాయకుడు**



**తెలుగు-వెలుగు పెబ్బేరు:** ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి కృషితో పెబ్బేరు మండలం(వై)శాఖపూర్ పలు అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యేకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావలి గోవింద్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.ఆ నిధుల మంజూరుకు సహకరించిన వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ కు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని, శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనుల సమస్యలు త్వరలో తీరుతాయని అయన అన్నారు. ఎమ్మెల్యే దత్తత గ్రామానికి గ్రంథాలయం భవన నిర్మాణానికి 5 లక్షలు,మహిళా సమైక్య భవన నిర్మాణానికి 5లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద సీసీ రోడ్డుకు 5లక్షలు,వైకుంఠ మఠముకు 5లక్షలు,జిల్లా పరిషత్,మండల పరిషత్ పాఠశాలలకు కిచెన్ షెడ్లకు 4లక్షల నిధులు మంజూరు, కావడంతో (వై)శాఖపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావలి గోవింద్,గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది : ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బూత్ ఇన్చార్జ్ గా నియామకం చేసుకున్న 13 మంది ఇన్చార్జ్ లు ప్రతి ఓటర్(పట్టభద్రులు) ను కలుసుకొనే విధంగా కార్యచరణ రూపొందించుకోవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి చిర్ల తిలక్ రెడ్డి వర్తక సంఘం హాల్లో ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనపర్తి మండలంలో 2361, బిక్కవోలు 2086, పెదపూడి 2163, రంగంపేట 2162 వెరసి 8772 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. శాసన మండలి సభ్యునిగా ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ని చూడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదేవిధంగా రాజశేఖర్‌కి ముందస్తు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎంఎల్ సి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, తూర్పు గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు కె ఎస్ జవహర్, మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్కూల్ అసిస్టెంట్ సుశీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలం వెంకటాపురం పంచాయతీ పరిధిలోని ఎం పి యు పి హై స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) డి సుశీల బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన నేపథ్యంలో విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఏపీ సివిల్ సర్వీసెస్ కాండక్ట్ రూల్స్ 1964 కి లోబడి సస్పెన్షన్ చేస్తూ జిల్లా పాఠశాల విద్యా అధికారి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల చే కారు శుభ్రపరచడం, ఇతర వ్యక్తిగత పనులు చేయించడం పై సమగ్ర దర్యాప్తు చేపట్టిన తర్వాత వాస్తవాలను ధ్రువీకరించి నిజ నిర్ధారణ తదుపరి సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చెయ్యడం జరిగిందన్నారు.

# మెగా మెడికల్ క్యాంపులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, కార్పొరేటర్ జక్కుల





**హనుమకొండ, ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** కాజీపేట పట్టణం 62వ డివిజన్ సోమిడి కమ్యూనిటీ హాల్ లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో మిడి కవర్ హాస్పిటల్ సహకారంతో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ.. ప్రజలందరూ ఉద్యోగాల రీత్యా డ్యూటీ పనులలో లీనమై వారి ఆరోగ్యాన్ని సరిగా పట్టించుకోకపోవడంమే షుగర్, బీపీ, వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, కావున అందరూ సమయానికి తగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసి బీపీ, షుగర్, గుండె పరీక్షలు ఉచితంగా ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారని కావున ప్రజలందరూ ఈ క్యాంపును వినియోగించు కోవాలని, అలాగే ప్రజల ఆరోగ్యాల ఆరోగ్యాల కోసం ప్రజలకు సహకరిస్తూ ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బిగ్ టీవీ, మెడికవర్ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ–రజాలి, కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళలు, సోమిడి ప్రజలు బిగ్ టీవీ సభ్యులు, మెడికవర్ వైద్య డిపార్ట్మెంట్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అంకెల గారడీతో రంకెలు చూపించారు

- సామాన్యులకు అందని ద్రాక్షగా నిరాశ జనకంగా కేంద్ర బడ్జెట్
- ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్



**కరీంనగర్, ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో రంకెలు చూపించిందని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ చెప్పారు, ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించిందని బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానం నుండి 107వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పాలి. తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతమో అర్థం చేసుకోవచ్చు. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు చెప్పడం లేదు. దేశవ్యాప్తంగా దారిద్ర రేఖకు దిగువనున్న కోట్లాదిమంది ప్రజలకు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపధను మోడీ ప్రభుత్వం సంపన్నులకు, కార్పొరేట్లకు కట్టబెట్టింది. 11సంవత్సరాల పాలనలో మైనార్టీల సంక్షేమంపై శీతకన్ను, విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిగిలింది. అవినీతిని నిరోధించామని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గణాంకాలే అవినీతి పెరిగిందని సూచిస్తున్నాయి. బిజెపి పాలన దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. ఈబడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పర్చింది. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు దేశం దివాలా తీస్తుందని అన్నారు.

# ఫీజు పోరు దీక్షలు విజయవంతం చేయండి: చెల్లుబోయిన గోపాలకృష్ణ



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఈనెల 5 న వైయస్సార్సీపి రాజమహేంద్రవరంలో నిర్వహించే ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం అనపర్తి నియోజకవర్గం బిక్కవోలులో మాజీ ఏఎంసీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి నివాసములో బిక్కవోలు మండల మండలం ముఖ్య నాయకులతో గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పార్టీని బలపరచడానికి ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించి పార్టీ ప్రతిష్ట కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతతో కొట్టుమిట్టు లాడుతుందని సూపర్ సిక్స్ హామీల అమలు పరచడంలో కాలయాపన చేస్తుందని చెప్పారు. విద్యార్థులకు నాలుగు వార్షికల ఫీజు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా ఈనెల ఐదో తేదీన రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫీజు పోరు దీక్ష విజయవంతం చేయాలని వేణుగోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్లు సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, పోతుల ప్రసాద్ రెడ్డి, జంగా మురళి కృష్ణారెడ్డి ఇంకా పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

- జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ



**టేకుమట్ల,ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ టేకుమట్ల మండలంలోని మాదిగలకు లిటేకుమట్ల మండల ఫోరమ్ అధ్యక్షులు సంగి రవి 50 డప్పుల బహుకరణ.....ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి ఫిబ్రవరి 7వ తారీకున హైదరాబాదులో జరగబోయే సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో ఈ సభను ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మన మాదిగ బిడ్డ మాజీ ఎంపీటీసీ ల మండల ఫోరమ్ అధ్యక్షులు సంగి రవి తన వంతు 50 డప్పులు కొనిస్తానని ముందుకు రావడం మన గౌరవకారణం అతనికి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అందరూ సాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ వై ఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మరియు ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బోయిని కిష్టయ్య మాదిగ, ఎం ఎస్ పి మండల ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య మాదిగ , ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షలు అక్కల భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు మచ్చ సరోత్తమ్ మాదిగ, వెలిశాల ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బోయిని శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిని రజినీకాంత్ మాదిగ సిరికొండ సాంబయ్య మాదిగ అంబాల మూగయ్య మాదిగ, అంబాలా మధునయ్య మాదిగ ఇల్లందుల సుమన్ మాదిగ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్‌లో ముత్తునూర్ విద్యార్థి ప్రతిభ



**వెల్గటూర్, ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ లో జగిత్యాల్ జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ విద్యార్థిని కే. స్వాతి తన ప్రతిభను కనబరిచింది. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల 31 శుక్రవారము హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర సాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ జరిగింది. ఈ ప్రతిభాపాటవ పరీక్షల్లో జెడ్.పి.హెచ్.ఎస్ ముత్తునూర్ పాఠశాల నుండి పాల్గోన్న కే.స్వాతి విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరించింది. దీనికి గాను ఆమెకు ప్రశంసా పత్రముతో పారితోషికం 2000 నగదు అందించారు. టిఈడి ఎక్స్ లో పాల్గొనుటకు అర్హత సాధించింది. ఈ అవార్డు రావడంలో కృషి చేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు ఏ.వెంకటేశ్వర రెడ్డి కృషిని కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు విమలాదేవి ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# లక్ష డబ్బులు వెయ్యి గొంతుల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**తొర్రూరుఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసంగిస్తూ ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి ఫిబ్రవరి 7వ తారీకున హైదరాబాదులో జరగబోయే సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో రాగలరని కోరారు.

# కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొన్న రాష్ట్ర డిజిపి శ్రీ జితేందర్



**జగిత్యాల,ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** డిజిపి కి ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త మంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలు అందజేశారు. ముందుగా కొండగట్టుకు విచ్చేసిన డిజిపి గారిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. అనంతరం సాయిదబలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డీజీపీ జిల్లా యొక్క స్థితిగతులు, శాంతిభద్రతల గురించి జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పీ గారిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు డిఎస్పీ రఘు చందర్, RI కిరణ్ కుమార్,మల్యాల సి.ఐ రవి ఎస్.ఐలు సతీష్, రవికుమార్ ఉన్నారు

# బడ్జెట్ అన్ని రంగాల వారికి ఆమోదయోగ్యంగా ఉంది

- ఐసిఏఐ చైర్మన్ భగవాన్ దాస్



**వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** వరంగల్, శనివారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ముఖ్యంగా వ్యవసా య అభివృద్ధి, చిన్న పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవ డంతో పాటు ఇండివిడ్యువల్ ఇన్కమ్ 12 లక్షల వరకు టాక్స్ మాఫీ, టిడిఎస్ , టిసిఎస్ ప్రక్రియను సరళి కృతం చేశారని వ్యాపార రంగాల అభివృద్ధి మరియు ఆర్థిక రంగాల అభివృద్ధి కోసం ఈ బడ్జెట్ నీ రూపొందించి అందరికీ అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ దేశంలోని అన్ని వర్గాల వారికి న్యాయం చేశారని ధన్యవాదాలు తెలియజేసినఐ సిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ సీఏ భగవాన్ దాస్ ముందడ తెలిపారు.

# తెలంగాణ రైతు సంఘం మండలాధ్యక్షుడిగా రాయకొమురు



**టేకుమట్ల, ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడిగా ఉడుత రాయకొమురును, కార్యదర్శిగా పోతనవేణి కుమారును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో మండల కమిటీని నియమించారు.రజినీకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలోకి నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# మార్కండేయ స్వామి జయంతి

- పద్మశాలి మండల అధ్యక్షుడు దూడం రాజు



**టేకుమట్ల, ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు దూడం రాజు ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర చేనేత విభాగం నాయకులు ఆడెపు సంపత్ ముఖ్య అతిథులుగా పాల్గొనీ మండల సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందని వారికి కృతజ్ఞతలు తెలిపినారు. వారితోపాటు పద్మశాలి సంఘం మండల నాయకులు వంగ నరేష్, పోలు రమేష్, దూడం రాములు, మచ్చగిరి సారయ్య, దూడం బిక్షపతి, వెంట వేణు, ఊషకోయల శంకర్, బండి ప్రసాద్, పెండెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చింతపల్లి, కొత్తూరు(సి) గ్రామాలను కురవి మండలంలో కలపాలి...

**కురవి, ఫిబ్రవరి 1 (తెలుగు – వెలుగు):** ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు వినతిపత్రం సమర్పించిన కొత్తూరు (సి) వాసులు.సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.అధికారులతో మాట్లాడి ప్రజలఅభిష్టం నెరవేరేలా చూస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు.మండల నాయకులు పగడాల క్రిష్ణా రెడ్డి.చిప్పరపల్లి వెంకన్న.రాయభారపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**రామడుగు, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** రామడుగు మండల కేంద్రంలోని మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం మార్కండేయ దేవాలయంలో ఘనంగా వేడుకలునిర్వహించారు. అధ్యక్షులు భైరి వీరేశం, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సామల లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి మంచే భూమయ్య, కోశాధికారి భీమనాతిని రవీందర్, గుడి అధ్యక్షులు భీమనాతిని విష్ణు,అధ్యక్షులు ఎలగందుల రాజేశం కార్యవర్గ సభ్యులు వేముల రాజేశం, వేముల శ్రీనివాస్, సిరిపురం లక్ష్మణ్, కోడూరి రాజేశం వేముల లక్ష్మిపతి తదితరులు పాల్గొని దేవుని భక్తి శ్రద్దలతో పల్లకి సేవ చేశారు

# పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం









**గంగాధర, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** గంగాధరలో బూరుగుపల్లి, లింగంపల్లి, కోట్లనరసింహులపల్లి, గ్రామాలలో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఇట్టి కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి పూజలో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రూరు ప్రతినిధి,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని కర్కాల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట రెడ్డి ఆహ్వానం మేరకు, దుర్గమ్మ తల్లి పండుగలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, వారు అమ్మవారికి ప్రత్యేక దర్శనం వేసుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గమ్మ తల్లి పండుగ సందర్భంగా, గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పండుగలో పాల్గొన్న భక్తులు, నాయకులు, మరియు స్థానిక ప్రజలు పండుగను విజయవంతం చేయడానికి తమ సహకారం అందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.



# బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఈగ శ్వేతారాజు ముదిరాజ్

**● నియమ పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):**ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజును బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా ఏమిచ్చిన సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు. బాధ్యత అప్పజెప్పినందుకు పార్టీ ముఖ్య నేతలకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఆల్కలంబ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సునీత రావు,టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,మేడ్చల్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ రాజొల లక్ష్మ,మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చింత నిర్మలా రెడ్డి,స్టేట్ సెక్రటరీ అనంతలక్ష్మి,జిల్లా జనరల్ సెక్రెటరీ మెరుగు.సునీత, తదితరుల సహాయ సహకారాలతో నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాతోటి అక్కాచెల్లెళ్లకు,అన్నదమ్ములకు అందరికీ నూతనంగా ఎన్నికైన బి బ్లాక్ అధ్యక్షురాలు ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత

**● ప్రమాదవశాత్తు చనిపోయిన కొలికపోగు సోమయ్య కుటుంబానికి 75 వేలు ఆర్థిక సహాయం ● ఎందరికో సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్న "జాంబవవాసులం" గ్రూప్**



**ఖమ్మం, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ సాయం చేస్తూ ఎందరికో బాసటగా నిలుస్తున్న జాంబవవారసులం గ్రూపు. ప్రమాదవశాత్తు మరణించిన సోమయ్య కుటుంబానికి శనివారం జాంబవ వారసులం గ్రూపు సభ్యులు తమ గ్రూపు సభ్యులు ద్వారా సేకరించిన 75 వేల రూపాయలను అందజేశారు. వివరాల్లోకెళితే... ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపోగు సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సోమయ్య జాంబవవారసులం గ్రూపులో సభ్యుడుగా ఉండటంతో ఆ గ్రూపులోని సభ్యులు అందరూ కలిసి తలా కొంత జమచేయగా వచ్చిన 75,000 రూపాయలను కల్లూరు లోని యూనియన్ బ్యాంక్ లో సోమయ్య కూతురు కొలికపోగు శ్రీతపస్వి పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయటం జరిగింది. అట్టి బాండ్ పేపర్ ను శనివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్ చేతులమీదుగా సోమయ్య కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమయ్య కుటుంబ సభ్యులతో పాటు బొజ్జ గంగన్న, పేరెల్లి శ్రీను, కిన్నెర వెంకటేశ్వర్లు, తోటపల్లి జీవన్, కంచర్ల కర్నాకర్, కనకం సైదులు, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, నెమలి కిషోర్, గురిజాల నరేష్, దాసరి చంద్రశేఖర్, తోళ్ల శ్రీను, పరిమల రాము, కోట జగదీష్, కాంపాటి ప్రభుదాస్, బాలమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట పాఠశాలకు, అంగన్వాడి విద్యార్థులకు 100 ప్లేట్ల వితరణ

**● బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తపేట శాఖ**





**వెల్గటూర్,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మండల ప్రాథమిక పాఠశాల కొత్తపేట కు బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తపేటశాఖ కమ్యూనిటీ స్కూల్ రెస్పాన్సిబులిటీ ప్రోగ్రామ్ లో భాగంగా కొత్తపేట పాఠశాల మరియు అంగనవాడి కేంద్రానికి 100 ప్లేట్లను, ఆట వస్తువులు మరియు చార్ట్స్ ను బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్, అనిల్ శనివారం ఎంపీ.పీ.ఎస్ కొత్తపేట పాఠశాల విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, తిరుపతి, శైలజ, యాదలక్ష్మి ,శ్రీ జగన్నాథ రావు, మరియు అంగన్వాడి టీచర్ మపాల్గొన్నారు.సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు.



# కామ్రేడ్ పార్వతమ్మకు విప్లవ జోహార్లు

**● అంతిమ యాత్రలో పాల్గొన్న పలువురు నేతలు**



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** కామ్రేడ్ మద్ది అప్పారెడ్డి సతీమణి మద్ది పార్వతమ్మ(70) 2025, జనవరి-31, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం, రాజారం గ్రామంలో సుమారు సాయంత్రం 8:30 నిమిషాల ప్రాంతంలో చివరి శ్వాస వదిలారు. పార్వతమ్మ మరణం విప్లవ పోరాటాలకు, సంస్థలకు, తీరని లోటు అని అంతిమ యాత్రలో పాల్గొన్న పలువురు నేతలు కొనియాడారు. ఆమే పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలతో ఆమె మృతికి తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు, బంధు,మిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ పార్వతమ్మ చేతి ముద్దను తినని విప్లవకారులు లేరేని, వివిధ విప్లవ సంస్థలలో పనిచేస్తున్న ఎందరో విప్లవకారులకు పార్వతమ్మ ఒక అక్కగా, తల్లిగా సుపరిచితరాలని కొనియాడారు. గత నెల రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, అమరత్వాన్ని పొందిన పార్వతమ్మకు విప్లవ జోహార్లు తెలియజేస్తూ నివాళులు అర్పించారు. ఫిబ్రవరి-1, 2025, శనివారం రోజు పార్వతమ్మ అంతిమ యాత్రలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కొమురయ్య, తెలంగాణ రైతాంగ సమితి నల్లెడ మాధవరెడ్డి, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పేర్ల నాగయ్య, సిపిఐ(ఎం.ఎల్) సీనియర్ నాయకులు అప్పారెడ్డి, జై భారత్ జాతీయ ఉపాద్యాక్షులు గుండు వెంకన్న, తెలంగాణ ప్రజా ఫ్రంట్ మదార్ గౌడ్, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు మందుల శ్రీను, ఈదయ్య తదితరులు పాల్గోన్నవారిలో ఉన్నారు.

# పంట నమోదు సమగ్రంగా ఉండాలి

**● జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య ● డిజిటల్ క్రాప్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు**



**ఖమ్మం, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** పంట నమోదు సమగ్రంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. రఘునాధపాలెం మండలం వి వెంకటాయపాలెం క్లస్టర్ గణేశ్వరం గ్రామంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య డిజిటల్ క్రాప్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో, క్లస్టర్ స్థాయిలో పంటల నమోదు సమగ్రంగా ఉండాలని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతులు పండించిన పంటలు విక్రయాలకు ఈ పంట నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ నమోదు ఎలా నమోదు చేస్తుందన్నది పరిశీలించారు. అనంతరం రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న పంటలను ఆయన ఏఈఓ శిరిణ్మయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పై కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ పవన్, ప్రత్యూష, ఏఈవో శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం - ఒక ప్రాణదాత బాధ్యత: పాంపటి శ్రీ కాంత్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** పెద్దపల్లి పట్టణం గల ఆర్యవైశ్య భవన్ లో కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మన ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమైన విషయం. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 20 యూనిట్ల రక్తం అందించడం ద్వారా ఎంతోమంది జీవాలు కాపాడటానికి తోడ్పడినందుకు హృదయపూర్వక అభినందనలు. ఈ సందర్భంగా వైబ్రేట్ సొసైటీ స్థాపకుడు పాంపటి శ్రీకాంత్ మాట్లాడుతూ రక్తదానం అనేది మనిషి చేయగలిగిన గొప్ప దానాల్లో ఒకటి. ఇది ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడే పవిత్రమైన చర్య. అనేక మంది రక్తహీనత, అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆపరేషన్ల కారణంగా రక్తానికి తాపత్రయంగా ఎదురుచూస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో రక్తదాతల సహాయం ఎంతో కీలకం అని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంచాల వరప్రసాద్, రెడ్ క్రాస్ చైర్మన్ రాజగోపాల్ ,వైబ్రంట్ సొసైటీ నుండి పాంపాటి శ్రీకాంత్, మరియు ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొని రక్తదానం చేయడం సమాజ సేవలో మరో గొప్ప ముందడుగు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా జరుగాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వక శుభాకాంక్షలు.



## ఫీజు పోరు నిరసనను విజయవంతం చేయండి: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



**కర్నూలు పత్తికొండ, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థుల విడుదల చేస్తామని కూటమి నాయకులు విద్యార్థులకు మోసం చేస్తున్నారని, వారి మోసాన్ని తెలియజేసేందుకు ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్సీపీ చేపట్టే ఫీజు పోరు నిరసన కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, వైఎస్సార్సీపీ యువజన విభాగం నాయకులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి మరియు మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులతో కలసి పోస్టర్ రిలీజ్ చేశారు. స్థానిక రాజ్ విహార్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి



**ఆదోని ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేవిశెట్టి ప్రకాష్ అన్నారు. శనివారం సబ్‌కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ ను కలిసి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీసులు కమిటీ సభ్యులు సంయుక్తంగా కలిసి ట్రాఫిక్ రహిత ఆదోనిగా చేయాలన్నారు. ప్రమాదాల నివారణ కోసం స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన ఆర్‌సిడిఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి



**పులివెందుల ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** పార్లమెంటు సభ్యులు వైవి సుబ్బారెడ్డి ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేందర్ రెడ్డి కలిసి ఆంధ్ర ప్రదేశ్ లో జరుగుతున్న రెడ్ల పై దాడులు మరియు రెడ్లకు జరుగుతున్న అన్యాయాలను ఆర్థికంగా ఇబ్బందులను మరియు విద్యా ఉద్యోగ అవకాశాల గురించి రెడ్లకు సహాయము జరిగేటట్లు చూడాలని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్లమెంటు సభ్యుడు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం మాజి చైర్మన్ అయినా వై వి సుబ్బారెడ్డి ని పులివెందులలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వినతి పత్రం సమర్పించి రెడ్డి సమస్యల గురించి వివరిస్తూ రెడ్ల పై పెడుతున్న తప్పుడు కేసుల గురించి రెడ్లు వైయస్సార్సీపి పార్టీకి చేస్తున్న సేవలు గురించి మరియు పేదల రెడ్ల స్థితిగతుల గురించి క్షుణ్ణంగా వై వి సుబ్బారెడ్డి కి తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని వై వి సుబ్బారెడ్డి కి తెలపడం జరిగింది వై వి సుబ్బారెడ్డి మన రెడ్లకు సపోర్ట్ గా ఉంటానని చెప్పడం జరిగింది అలాగే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం జరగడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చాడు.

## కోటిక్రతువుల శ్రీకరం మాఘమాసం”



**కాకినాడ ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** శ్రీవారి సేవా సమాజం ఆధ్వర్యాన కాకినాడ సూర్యారావుపేట దూసర్లపూడివీధిలోనిస్వయంభూ భోగి గణపతి పీఠంలో శ్రీవారి 70వ జపయజ్ఞ పారాయణ జరిగింది. శనివారం ఉదయం విష్ణు సహస్ర నామ పారాయణతో రాజ్యలక్ష్మీసమేత భావన్నారాయణ స్వామిని ఆరాధించారు. మాఘ మాసంలో నారాయణు ని పూజ వలన అంతర్గతశాంతి ఆధ్యాత్మిక సాఫల్యత కోటి క్రతువుల శ్రేయస్సు కలుగుతుందని పీఠం తెలియ జేసింది. రథసప్తమి భీష్మఏకాదశి మహా శివరాత్రి మాఘమాస పర్వదినాలు కాగా భావ సంయుక్తంగా భక్తుల సత్సంకల్పాలు నెరవేర్చే పంచ భావనారాయణ క్షేత్రాల్లో మహావిష్ణువుని దర్శించడం మాఘఫల వైశిష్ట్యంగా పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. మాఘమాస వ్రతం నిర్వహించిన ముత్తయిదువులకు తాంబూలాలు ప్రధాన చేసారు.

## పొలాలలో విద్యుత్ కేబులు అపహరణ



**శింగనమల ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** మండల పరిధిలోని శోధన పల్లి గ్రామంలోని తోటలు పొలాలలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పలువురి రైతుల విద్యుత్ కేబుల్ వైర్లు. డ్రిప్ పైపులు అపహరించారు. దాదాపు నెలరోజుల క్రితం ఇదే గ్రామంలో విద్యుత్ కేబుల్ వైర్లు చోరీ చేశారు. మరోసారి దొంగలు చోరీకి పాల్పడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన పంట పెట్టుబడులు. గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న తమను ఈ వరుస కేబుల్ వైర్ల చోరీతో మరింత నష్టపరుస్తున్నారని. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి దొంగలను పట్టుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం

- కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్



**కర్నూలు ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం అని జిల్లా కొత్త ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడ కర్నూల్ జిల్లా ఎస్పీగా పనిచేసిన జి. బిందు మాధవ్ కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆ స్థానంలో విక్రాంత్ పాటిల్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మొదటగా ఏఆర్ సిబ్బంది గౌరవవందనం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు పూరోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీస్సులు అందజేశారు. అనంతరం డిపిఓ లోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరులతోజిల్లా ఎస్పీ మాట్లాడారు. తాను కర్నూలు జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడతామన్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల జరిగే నేరాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలు చేధించడం, కట్టడితో పాటు, సైబర్ నేరాల నివారణకు అవగాహన చర్యలు తీసుకుంటామన్నారు. డిజిటల్ అరెస్టు, ఆధార్ కార్డు నెంబర్ తో మోసాలు , క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామనే సైబర్ మోసాల పట్ల ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ మోసాల విడియో క్లిప్పింగ్స్ ను కళాశాల , పాఠశాలల అధ్యాపకులు, మహిళ పోలీసులు, మీడియా ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి గ్రామంలో, పట్టణంలో సిఎస్ ఆర్ నిధులతో సిసి కెమెరాల నిఘాను పెంచుతామన్నారు. ఏ చిన్న పాటి సంఘటన జరిగిన కేసులు ఛేదించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయన్నారు. నేరాల నివారణ లో జిల్లా పోలీసుశాఖ కు, జిల్లా ప్రజలు మరియు మీడియా వారు తమ వంతు సహకారం అందించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఎస్పీ .విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురించి కొన్ని వివరాలు.విక్రాంత్ పాటిల్ 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తమిళనాడు రాష్ట్రం కేడర్ కు ఎంపికైన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ అయ్యారు.2016 లో తుళ్లూరులో ఎఎస్పీ గా, 2017 లో పార్వతీపురం ఓఎస్టీగా పనిచేసి ఎస్పీగా పదోన్నతి పొందారు.2018లో చిత్తూరు జిల్లా ఎస్పీగా , ఆ తర్వాత 2019 లో విశాఖపట్నం డీసీపీగా , గుంతకల్లు రైల్వే ఎస్పీగా, విజయవాడ డీసీపీగా, 2021 లో విజయనగరం 5 వ ఎపిఎస్పీ బెటాలియన్, 2023లో పార్వతీపురం మన్యం ఎస్పీగా పనిచేశారు.2024 లో ఎపిఎస్పీ 3 వ బెటాలియన్ కాకినాడ కమాండెంట్ గా, ఆ తర్వాత కాకినాడ జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం బదిలీపై కర్నూలు జిల్లాకు వచ్చారు. సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిస్పీలు , సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది నూతన జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న జిల్లా ఆర్ఐఓపై చర్యలకు డిమాండ్

- ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ఐసా ఆందోళన
- ఆత్మ హత్యలపై మెజిస్టీరియల్ విచారణకు డిమాండ్



**ఉరవకొండ ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** విద్యార్థి మృతికి కారకులైన నారాయణ విద్యాసంస్థ పై తక్షణమే చర్యలు చేపట్టాలి. కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థకు తొత్తుగా తాబేదారుగా వ్యవహరిస్తున్న ఆర్ఐఓను తక్షణమే సస్పెండ్ చేసి, మంత్రి నారాయణను తక్షణమే పదవి నుంచి తప్పించాలని కోరుతూ ఆర్ ఐ ఓ కార్యాలయం ఎదుట శనివారం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వేమన ,జిల్లా అధ్యక్షకార్యదర్శులు రోదం శివ కుమార్, కమతం బాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి మృతి పై జిల్లా వ్యాప్తంగా వరస ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులకు చీమకుట్టినట్లైనా లేదని వారు తూర్పారబట్టారు. ఆత్మహత్యకు కారకులైన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసుకోవాలని వారు పట్టుబట్టారు. కళాశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో తప్పుడు మాటలు చెప్పి జేఈఈ ఐఐటి మరియు ఇతర తప్పుడు కోర్సులను విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మబలికి మోసం చేయడం జరుగుతుందని ధ్వజ మెత్తారు ప్రభుత్వ పాఠ్యాంశాలకు దూరం చేసి జేఈఈ, ఐ ఐ టి కోర్సు లంటూ మోసగింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆర్ ఐ ఓ చూసి చూడనట్టు వ్యవహరిస్తూ సంస్థలకు తాబేదారుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఆత్మహత్య సంఘటనలపై మెజిస్టీరియల్ విచారణ సాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అమరావతిలో నారాయణను మంత్రి పదవి నుంచి తప్పించేదాకా ఆందోళన చేస్తామని ఐసా విద్యార్థి సం ఘం నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కురుబ భీమేష్,( ఉరవకొండ) కృష్ణ మనో హర్ , రమణ, భారత్, రమేష్, అనిల్, పునిత్, మంజు నాథ్, ఎర్రిస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## గవి మఠంలో ‘బ్రహ్మోత్సవాల’ సన్నాహక సమీక్ష

- అన్ని శాఖల సహాయ సహకారాలు తీసుకోవాలి
- భవన స్థల లీజు బకాయిలు బాడుగల వసూళ్లపై దృష్టి సారించాలి
- సమీక్షకు ఉత్తరాధికారి డుమ్మా!



**ఉరవకొండ ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** గవి మట సంస్థానంలో మార్చి నెలలో జరిగే బ్రహ్మోత్సవాల సన్నాహక సమీక్షను శనివారం జగద్గురు చెన్నవసర రాజేంద్ర స్వామి అధ్యక్షతన జరిగింది. సమీక్షా సమావేశానికి ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి గైర్హాజరయ్యారు. ఆయనకు పిలుపు లేకపోయింది. దీంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గవిమట సహాయ కమిషనర్, మేనేజర్ రాణి ఆధ్వర్యంలో సమీక్షించారు. జగద్గురు చన్నబసవ రాజేంద్ర స్వామి మాట్లాడుతూ ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొంటారని తెలిపారు. బక్కాదులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా తగు చర్యలు చేపట్టాలని మేనేజర్ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల విజయ వంతం చేయటానికి అన్ని శాఖల అధికారులతో సమీక్షించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలని మేనేజర్ను సిబ్బందిని జగద్గురువు ఆదేశించారు. ఇప్పటినుంచి ముందస్తు ప్రణాళికలు చేపట్టాలన్నారు. గవిమట ఆవరణం లో స్థలాలు, దుకాణాల దారుల నుంచి ఎలాంటి బకాయిలు లేకుండా యుద్ధప్రాతిపదికన వసూలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో గవి మట సిబ్బంది గుగ్గిళ్ళ గోపి గోపి, ఏళ్ల నారాయణ స్వామి ఏజెంట్ రాజన్న గౌడ్ పాల్గొన్నారు. అనంతరం జగద్గురు ఆశీస్సులు పొందారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



**కడప టౌన్ ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కడప అమ్మవారి శాలయందు విశ్వజననీ లోకమాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా పడుచూరి వెంకటేశ్వర్లు ధర్మపత్ని పడుచూరి చాముండేశ్వరి, వారి కుమారులు లేపూరి మహేష్ ధర్మపత్ని లేపూరి మానస దంపతులు వారి కుమారులు కూర్చున్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు వాసవిగా విష్ణువర్ధన్ మహారాజు దుర్మార్గం అయినటువంటి కోరికను వ్యతిరేకించి హింసకు తావు లేకుండా విష్ణువర్ధన్ మహారాజును సంహరిస్తానని ఆర్యవైశ్యులకు తెలుపుతూ 102 గోత్రికలలైన ఆర్యవైశ్య దంపతుల చె అగ్నిగుండ ప్రవేశం చేసి తన యొక్క విశ్వరూప దర్శనాన్ని భక్తులకు చూపించి తను పార్వతిదేవి అంశమని భక్తులకు తెలియ చేశారు. తనతో పాటు అగ్నిగుండ ప్రవేశం చేసిన 102 గోత్రీకులందరిని ఎల్లవేళలా కాపాడు కుంటానని తెలిపారు.అమ్మవారి ఆత్మార్పణ పురస్కరించుకొని కడప అమ్మవారి శాల యందు ప్రత్యేకపూజలు నిర్వహించ్చారు. ఉభయదారులచె బంగారు బిందె, వెండి బిందె 108 మంది మహిళలచె క్షీరకలశములతో ప్రదర్శన గా వచ్చి అమ్మవారికి అభిషేకంచేశారు , మహా చండీ హెూమం, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కడప నగరం లోని ఆర్యవైశ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ

**జగిత్యాల,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈవో. శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని



తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో పట్ట భద్రులకు సంబంధించి 51 పోలింగ్ కేంద్రాల , ఉపాధ్యాయులకు సంబంధించి . ప్రస్తుతం అధికారుల వద్ద 149 పట్టభద్రులు, 20 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో డిస్పోస్ చేయడం జరుగుతుందని అన్నారు. జగిత్యాల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 51 పోలింగ్ కేంద్రాలను పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు కామన్ గా ఏర్పాటు చేశామని అన్నారు. పట్టభద్రులకు ప్రత్యేకంగా 20 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధను జివాకర్ రెడ్డి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## పుస్తకావిష్కరణ సభ విజయవంతం చేయండి

**గోదావరిఖని,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** ఈనెల 4న గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బివివి , అరసం సంయుక్త నిర్వహణలో బుద్ధుడి నుండి గద్దర్ వరకు, అస్పృశ్య యోధుడు పుస్తకావిష్కరణ సభ విజయవంతం చేయాలని నిర్వాహకులు వై యాకయ్య, మాదాసు రామ్మూర్తి, వేల్పుల నారాయణ ఏలేశ్వరం వెంకటేష్ తెలిపారు. ఈమేరకు శనివారం వారు మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్మిక నాయకుడిగా ఆర్ ఎఫ్ సి ఎల్ నుండి సింగరేణి వివిధ సంఘటిత, అసంఘటిత కార్మిక హక్కుల నాయకుడిగా ఎదిగిన అభ్యుదయ వాది బొజ్జ బిక్షమయ్య జీవిత చరిత్రను కవి రచయిత కాలువ మల్లయ్య ద్వారా పుస్తక రచన జరిగిందని, 4న పుస్తకావిష్కరణ సభ ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే బొజ్జ బిక్షమయ్య రచించిన బుద్ధుడి నుండి గద్దర్ వరకు పుస్తకాన్ని కూడా ఈ వేదికపై ముఖ్య అతిథులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తదితర అతిధులచే పుస్తకావిష్కరణ సభ నిర్వహించనున్నట్లు ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా భూక్యా బీమా నాయక్

**- శుభాకాంక్షలు తెలియజేసిన పద్మశ్రీ కేతావత్ సోములాల్ నాయక్**



**మేడ్చల్ మల్కాజిగిరి,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** వలిగొండ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా ఎన్నికైన భూక్య భీమా నాయక్ ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించిన రాష్ట్ర బంజారా గిరిజన నాయకులు.పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ నాయక్, టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి గిరిజన విభాగం మాలు నాయక్, జి జి కాలనీ అధ్యక్షుడు బానోత్ పడితీయ నాయక్‌లి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తేజావత్ ఠాకూర్ నాయక్,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు ధనవత్ లింగ నాయక్ భూక్య రవి నాయక్,లంబాడి ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ నాయక్, బుక్య రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి మహిళకు పుస్తే మట్టెలు అందజేసిన సిఐ నిరంజన్ రెడ్డి



**కోరుట్ల,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 67 వ పేదింటి మ హిళ పెళ్ళికి పుస్తె మట్టెలుఅందజే తమెట్ పల్లి మండలం బండలిం గాపూర్ గ్రామంలో నివసిస్తున్న సా యమ్మ అనే పేదింటి మహిళ కు మార్తె రమ్య వివాహానికి పుస్తె మట్టె లు మరియు పట్టు చీరను మరి యు 25 కేజీ రైస్ బ్యాగ్ ఫ్రెండ్స్ వె ల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి చేతులమీదుగా శనివారం అందజేశారు. ఇలాంటి సమాజ హితం కార్యక్రమా లను నిర్వహిస్తు న్న ట్రస్ట్ సభ్యులను సిఐ అభినం దించారు.

## డ్రోన్ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలి

**కోరుట్ల,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** మెట్ పల్లి పట్టణంలో సర్వే ఆఫ్ ఇండియా టీం సభ్యులు చేపట్టిన మాస్టర్ ప్లాన్ డ్రోన్ సర్వే శనివారం మొదలు కాబడినది.ఇట్టి సర్వేను మున్సిపల్ కమిషనర్ శ్రీ టి. మో హన్ ప్రారంభించినారు.సర్వేకు అవసరమగు మెయిన్ పాయింట్స్ గుర్తించుట ప్రారంభమైనది అలాగే సిబ్బందిని కూడా కేటాయించడం జరిగినది. కావున మాస్టర్ ప్లాన్ డ్రో న్ సర్వేనకు పట్టణ ప్రజలు సహ కరించగలరని మున్సిపల్ కమిష నర్ కోరారు. ము న్సిపల్ కమిషనర్ శ్రీ టి.మోహన్ సర్వే ఆఫ్ ఇండియా టీం సర్వేయ ర్ శ్రీ వి. గోపాల్ రావు టీం మెంబర్స్ ఈ.ఫిలిప్స్ రాజ్ కె .ఈశ్వరయ్య టి పి ఓ రాజేంద్రప్రసాద్ మరియు ము న్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# వాసవి క్లబ్ కేసీజీఫ్ డాక్టర్స్ వరంగల్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసిన డా. వి.ప్రవీణ్ కుమార్ బృందం
- రూ. 40 వేల విలువైన సేవ కార్యక్రమాలు చేసిన వాసవి క్లబ్ కేసీజీఫ్ డాక్టర్స్

**వరంగల్, ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** వాసవి క్లబ్ కేసీజీఫ్ డాక్టర్స్, వరంగల్ 2025 నూతన కార్యవర్గం 31-01-2025 న ఐ ఎం ఎ హాల్ లో పదవి ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు గా డా వెనిశెట్టి ప్రవీణ్ కుమార్, సెక్రటరీ గా డా శివ్వా సృజన్, కోశాధికారి గా డా ఎస్.అవనీష్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులుగా డా ఎన్. ఆశా దీప్తి, డా ముక్క దిలీప్, జాయింట్ సెక్రటరీగా డా. రవీందర్, డా. అంచురి కార్తీక్ లు ఎన్నుకోబడ్డారు. గత సంవత్సరం లో వాసవి క్లబ్ కేసీజీఫ్ వరంగల్ అధ్యక్షులుగా సేవలు అందించిన డా వి. నరేష్ కుమార్ ఉండి రూ. 2. 20 లక్షల విలువైన సుమారు 20 సేవ కార్యక్రమాలు నిర్వహించి నందుకు గాను వారిని జోన్ చైర్మన్ గా పదోన్నతి ఇచ్చినట్టు వరంగల్ జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ వి.కిషోర్ కుమార్ తెలియ చేశారు. నూతనంగా కొలువుదీరిన కార్యవర్గం 8 బీద కుటుంబాలకు కుట్టు మెషిన్, పిండి మిల్లు, నిత్యావసర సామా



న్లు సుమారు రూ. 40వేల విలువైన సేవ కార్యక్రమాలు నిర్వహించి వారి దాతృత్వం చాటుకున్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వహ ణ నియమాల మేరకు ఈ సంవత్సరం మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు డా ప్రవీణ్ కుమార్ నేతృత్వం లోని కార్యవర్గం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గార్లపాటి సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా వేమిశెట్టి కిషోర్ కుమార్ డిస్టిక్ వి 101ఎ, గవర్నర్ ప్రత్యేక అతిథిగా డా. ముక్క దిలీప్ కుమార్, తానా - వరంగల్ ప్రెసిడె ంట్, మంచాల విజయ్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ అడ్మిన్ పబ్బ తి నాగభూషణం క్యాబినెట్ సెక్రటరీ సర్వీసెస్, మాదంశెట్టి సంపతి క్యాబినెట్ కోశాధికారి, గోపరపు




రమ ఉపేందర్ వైస్ గవర్నర్, విడియాల నూథన్ కుమార్, వైస్ గవర్నర్,ఇండక్షన్ అధికారి వివన్ ప్రతిభ సంకల్ప కేసిజిఎఫ్ పుల్లూరి శ్రీధర్, రీజియన్ చైర్మన్ గౌరవ అతిథులుగా డాక్టర్ కె. నాగార్జున రెడ్డి ఐఎంఏ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వివన్ కేసిజిఎఫ్ డాక్టర్ పి. సుధీర్ కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులు, వివన్ కేసిజిఎఫ్ డా. సోమ శ్రీధర్ రీజియన్ కో-ఆర్డినేటర్, డా. వల్లాల పృథ్వీరాజ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, నవ నిర్మాణ కోచ్, వల్లాల శైలజ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ లు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది: వెలిచాల రాజేందర్ రావు..

**కరీంనగర్,ఫిబ్రవరి 1 (తెలుగు - వెలుగు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలం గాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్య మిచ్చిందని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపారని మండిపడ్డారు. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్ట డం బాధాకరం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? ఈ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని నిలదీశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు ఉండి రాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా బడ్జెట్లో వాటి ప్రస్తావనే లేదన్నారు. కరీంనగర్ నుంచి ప్రాతిని ధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు సాధించలేకపోయారని విమర్శించారు..



# ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?




కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుముతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్పి ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాసిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

## తాగునీరు, పారిశుద్ధ్యం కోసం.. కేంద్ర బడ్జెట్‌లో రూ.74,226 కోట్లు

న్యూఢిల్లీ: తాగునీరు, పారిశుద్ధ్య శాఖకు 2025-26 కేంద్ర బడ్జెట్‌లో రూ.74,226 కోట్లు కేటాయించారు. గ్రామీణ గృహాలకు తాగు నీటి కనెక్షన్లు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్న జల్ జీవన్ మిషన్ (జేజేఎం)కు ఇందులో ఎక్కువ నిధులు కేటాయించారు. 2024-25 సంవత్సరానికి సవరించిన అంచనా రూ.29,916 కోట్ల కన్నా గణనీయంగా నిధులు పెరిగాయి. అయితే 2024-25 బడ్జెట్‌లో ఈ శాఖకు మొదట కేటాయించిన రూ.77,390.68 కోట్ల కంటే ఈ నిధులు తక్కువే.కాగా, 15 కోట్ల గ్రామీణ ఇళ్లకు కుళాయి నీటి కనెక్షన్లు అందించే లక్ష్యంతో కేంద్రం చేపట్టిన ప్రధాన కార్యక్రమమైన జల్ జీవన్ మిషన్ (జేజేఎం)కు అత్యధికంగా రూ.67,000 కోట్లు కేటాయించారు. 2024-25లో సవరించిన అంచనాలు రూ.22,694 కోట్లుగా ఉండగా ప్రస్తుతం ఇది గణనీయంగా పెరిగింది. ఈ మిషన్‌ను 2028 వరకు పొడిగించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.మరోవైపు జేజేఎం కింద సమాచారం, విద్య, కమ్యూనికేషన్ల కోసం రూ.80 కోట్లు, మిషన్ నిర్వహణకు రూ.13.50 కోట్లు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వాటర్ అండ్ శానిటేషన్‌కు రూ. 89.53 కోట్లు కేటాయించారు.కాగా, జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.25,276.83 కోట్లు కేటాయించారు. సవరించిన అంచనాల నుంచి రూ.21,640.88 కోట్లు పెరిగింది. నమామి గంగే మిషన్-2 కింద నదిని శుభ్రపరచడం, పునరుజ్జీవింపజేయడం కోసం రూ.3,400 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ.3,000 కోట్లు పేర్కొన్నారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో తాగునీరు, నీటిపారుదల సౌకర్యాలకు లక్ష్యంగా పెట్టుకున్న పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో రూ. 5,936 కోట్లు కేటాయించారు. ఇతర కీలక ప్రాజెక్టులలో భూగర్భ జల నిర్వహణ పథకమైన అటల్ భుజల్ యోజనకు రూ.1,780 కోట్లు, భూగర్భ జల నియంత్రణకు రూ.509 కోట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు.కాగా, గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) పరిస్థితిని కొనసాగింపు, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థల అమలుకు లక్ష్యంగా పెట్టుకున్న స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)కు గత సంవత్సరం మాదిరిగానే రూ. 7,192 కోట్లు కేటాయించారు. అత్యంత దుర్బల గిరిజన వర్గాలకు నీరు, పారిశుద్ధ్య సౌకర్యాల పథకం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కోసం రూ. 341.70 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు.



# బీహార్ ఎన్నికల కోసం బడ్జెట్ ఇంధనం

- **ప్రత్యే దృష్టితో వరాలు కురిపించిన నిర్మలమ్మ**
- **బడ్జెట్‌లో పలు పథకాలు ప్రకటించిన కేంద్రమంత్రి**

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్కడ ప్రస్తుతం నితీశ్ కుమార్ నేతృత్వంతోని ఎన్‌డిఎ సర్కార్ ఉంది. అక్కడ మరోమారు అధికారం కోసం ఎన్‌డిఎ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం బీహార్‌లో జేడీయూతో కలిసి బీజేపీ అధికారాన్ని పంచుకుంటోంది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ కీలక భాగస్వామి. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం.. బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. బీహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో




బీహార్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. తాజా బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక కేటా యింపులు చేశారు. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. మ ఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పని చేయబోతోంది.

అలాగే బీహార్‌లోని మిథిలాంచల్ ప్రాంతంలో యాభై వేల ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే వెస్టర్న్ కోసి కేనాల్‌కు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఇక, బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. అలాగే ఐఐటీ పట్నాను కూడా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేందుకు బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమిలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా బిహార్ పై వరాల జల్లు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న ఆ రాష్ట్రానికి వార్షిక పద్దులో ప్రత్యేక స్థానం దక్కింది. 'బిహార్‌లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుప డనున్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా బోర్డ్ చూస్తుంది' అని మంత్రి వెల్లడించారు. పదేళ్లలో 4 కోట్ల మంది కి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ దిశగా బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బిహార్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. దీనిద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు అందనుంది. బిహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదని తేల్చిచెప్పిన కేంద్రం.. ఎన్నికల ముందు ఇలా వరాల జల్లు కురిపించింది. గత ఏడాది సార్వ త్రిక ఎన్నికల తర్వాత జులైలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో కూడా రహదారుల అభివృద్ధి, గంగానది రెండు లైన్ల వంతెన నిర్మాణం, విద్యుదుత్పత్తి కేంద్రం వంటి పలు ఆర్థిక వరాలు ఇచ్చింది.

# హార్దిక్ పాండ్య టీ20ల్లో 1500 పరుగులు



భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తాజాగా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 1500 పరుగుల పరుగులు, 50 వికెట్లతోపాటు కనీసం ఐదు ఫిఫ్టీలు చేసిన తొలి భారత ప్లేయర్ గా నిలిచాడు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20లో పాండ్యా ఈ ఘనత సాధించాడు. 79/5తో జట్టు క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు బ్యాటింగ్ కు దిగిన పాండ్యా.. 27 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. ఓవరాల్ గా 30 బంతుల్లో 53 బాదిన సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు ఫోర్లు, కళ్లు చెదిరే నాలుగు సిక్సర్లు కూడా ఉన్నాయి. మరో ఆల్ రౌండర్ శివమ్ దూబేతో కలిసి భారత్ భారీ స్కోరు సాధించేందుకు బాటలు వేశాడు. ఈ క్రమంలో టీ20ల్లో అరుదైన ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటికే ఈ జాబితాలో ముగ్గురు అంతర్జాతీయ ప్లేయర్లు చోటు సాధించారు. తొలుత బంగ్లాదేశ్ కు చెందిన స్టార్ ఆల్ రౌండర్ షకీబల్ హసన్ చోటు దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన మహ్మద్ నబీ, జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా ఈ జాబితాలో స్థానం సంపాదించారు. తాజాగా హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్ లో ఫిఫ్టీ చేయడం ద్వారా ఈ ఘనత సాధించాడు. వైట్ బాల్ క్రికెట్ లో తిరుగులేని ఆల్ రౌండర్ గా ఎదిగిన పాండ్యా.. అటు బ్యాట్, ఇటు బంతితోనూ సత్తా చాటి టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఇక మూడో టీ20లో చివరివరకు నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడని విమర్శల పాలయ్యాడు. స్లోగా ఆడటంతో ఆ మ్యాచ్ లో భారత్ ఓడిపోయిందన్న విమర్శలకు తన బ్యాట్ తో తగిన రీతిలో జవాబిచ్చిన పాండ్యా.. కేవలం 27 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. టీ20ల్లో భారత్ తన జోరును ప్రదర్శిస్తోంది. ఈ ఏడాది సొంతగడ్డపై తొలి టీ20 సిరీస్ ను భారత్ సాధించింది. సొంతగడ్డపై భారత్ కిది వరుసగా 17వ టీ20 సిరీస్ కావడం విశేషం. శుక్రవారం పుణేలో జరిగిన నాలుగో టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో విజయం సాధించింది. బౌలర్లందరూ సమష్టిగా రాణించడంతో మళ్లీ గెలుపుబాటలోకి భారత్ ఎక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ దిగిన భారత్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఇంగ్లాండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్ లో భారత్ కు అన్ని కలిసి వచ్చాయి. ముఖ్యంగా చేసిన రెండు మార్పులు చాలా కలిసి వచ్చాయి. బ్యాటింగ్ లో పాండ్యాతోపాటు రింకూ సింగ్, శివమ్ దూబే సత్తా చాటారు. అలాగే కంకషన్ కు గురై దూబే మైదానం వీడగా, అతని స్థానంలో వచ్చిన హర్షిత్ రాణా మూడు వికెట్లతో సత్తా చాటాడు. తాజా విజయంతో సిరీస్ ను 3-1తో భారత్ కైవసం చేసుకుంది. సిరీస్ లో ఆఖరుదైన ఐదో టీ20 ముంబైలో ఫిబ్రవరి 2 (ఆదివారం) జరుగుతుంది. ఆ తర్వాత ఈనెల 6 నుంచి ఇరుజట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది.



# తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు, హ్యాట్రిక్

- అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో చరిత్ర సృష్టించిన వైష్ణవి శర్మ

2025 మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరినప్పటి నుండి, లెఫ్ట్-ఆర్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్లను కుదిపేసిన ఆమె, భవిష్యత్తులో భారత మహిళా క్రికెట్‌కు కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలిచే అవకాశముంది. వైష్ణవి శర్మ తన అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన రోజే చరిత్ర సృష్టించింది. మలేషియాపై తన తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు తీసి, హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ స్పిన్నర్‌గా నిలిచింది. ఆమె బౌలింగ్‌కు ప్రత్యర్థి జట్టు నిలవలేకపోయింది. భారత కెప్టెన్ నికి ప్రసాద్ తన ఆటను ప్రశంసిస్తూ, "ఆమె దేశం కోసం తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించింది," అని తెలిపారు. వైష్ణవి ప్రతిభ కొత్తేమీ కాదు. 2022లో జరిగిన మహిళల అండర్-19 టీ20 ట్రోఫీ ఫైనల్‌లో ఆమె తన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు కర్ణాటకను ఓడించేందుకు కీలక పాత్ర పోషించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో ఆమె 2 వికెట్లు తీసి, 50% డాట్ బాల్స్ వేయడం ద్వారా తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. 2022 అండర్-19 టోర్నమెంట్‌లో ఆమె 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. తన అద్భుత ప్రదర్శనకు గాను, %దీజజ×% ఆమెను 'జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ %-% ఉత్తమ మహిళా క్రికెటర్ (జూనియర్ డొమెస్టిక్)' అవార్డుతో సత్కరించింది. 2023లో, అండర్-19 టీ20 ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వైష్ణవి తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఆమె 4 ఓవర్లలో మెయిడిన్ బౌలింగ్ చేస్తూ కర్ణాటక కెప్టెన్ నికి ప్రసాద్ వికెట్‌ను కూల్చింది. మిజోరామ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ, 22 డాట్ బాల్స్ వేయడంతో పాటు, కేవలం 2 పరుగులకే 2 వికెట్లు తీసింది. 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్‌లోనూ వైష్ణవి అదే విధంగా కొనసాగింది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో ఆమె 15 వికెట్లు తీసి, అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచింది. మలేషియాపై 5 వికెట్లు తీసిన తర్వాత, సూపర్ సిక్స్‌ల్లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో 3-15తో రాణించింది, ఇంగ్లండ్‌తో సెమీ ఫైనల్‌లో తన అద్భుత బౌలింగ్‌తో 3 వికెట్లు తీయడంతో, భారత్ తేలికగా విజయం సాధించింది. సెమీఫైనల్‌లో ఆమె షార్లెట్ స్టబ్స్, ప్రిషా థానవాలా, షార్లెట్ లాంబెర్ట్‌లను వరుసగా ఔట్ చేస్తూ ఇంగ్లండ్‌ను కష్టాల్లో పడేసింది. ఒక్క ఆరు బంతుల వ్యవధిలోనే ఇంగ్లండ్ జట్టు 89/5 నుంచి 92/8కి పడిపోయింది. గ్వాలియర్‌కు చెందిన వైష్ణవి చిన్నతనం నుండి క్రికెట్‌పై ఆసక్తి చూపించింది. ఐదు సంవత్సరాల వయసులోనే తాన్సెన్ క్రికెట్ అకాడమీలో శిక్షణ ప్రారంభించింది. తన స్పిన్ బౌలింగ్‌లో వేగాన్ని, నియంత్రణను రవీంద్ర జడేజాను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంది. ఇప్పుడు, భారత జట్టు 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. టైటిల్‌ను కైవసం చేసుకునే క్రమంలో వైష్ణవి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. వైష్ణవి శర్మ తన అసాధారణ ప్రతిభతో భారత మహిళల క్రికెట్‌లో కొత్త శకం ఆరంభించనుంది. ప్రపంచకప్‌లో తన అద్భుత ప్రదర్శనతో పాటు, గతంలోనూ దేశవాళీ క్రికెట్ లో రాణించిన విధానం చూస్తే, భవిష్యత్తులో ఆమె భారత ప్రధాన స్పిన్నర్‌గా మారే అవకాశముంది. స్పిన్నర్ భారత క్రికెట్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లనుందని అనడంలో సందేహమే లేదు.

# సబ్‌స్టిట్యూషన్‌పై చెలరేగుతున్న దుమారం

- తప్పుబడుతున్న బట్లర్, మాజీ క్రికెటర్లు

టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. అతను బరిలోకి దిగడాన్ని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో సహా మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 3-1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా టీ20ల్లోకి అరంగేట్రం చేసి మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. మూడు కీలక వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శివమ్ దూబే కంకషన్ గాయానికి గురవ్వడంతో అతని స్థానంలో బరిలోకి దిగాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా ఆఖరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ వేసిన బౌన్సర్ శివమ్ దూబే హెల్మెట్‌కు బలంగా తాకింది. రూల్స్ ప్రకారం ఫిజియోలు వచ్చి అతన్ని పరీక్షించారు. బాగానే ఉందని చెప్పిన శివమ్ దూబే బ్యాటింగ్ కూడా కొనసాగించాడు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ అతను ఫీల్డింగ్ చేయలేదు. రెండు ఓవర్ల తర్వాత అతని స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగాడు. 3 వికెట్లు తీయడంతో పాటు జోస్ బట్లర్ క్యాచ్ అందుకున్నాడు. అయితే ఇది రూల్స్‌కు విరుద్ధమని, అన్యాయమని జోస్ బట్లర్ అసహనం వ్యక్తం చేశాడు. హర్షిత్ రాణా శివమ్ దూబేకు సరిపోలే ఆటగాడు ఏ మాత్రం కాదని మండిపడ్డాడు. ఈ నిర్ణయం తమ విజయాన్ని ప్రభావితం చేసిందన్నాడు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూషన్ రూల్ తీవ్ర చర్చనీయాంశమైంది. అసలు ఈ రూల్ ఏంటో తెలుసుకుందాం. క్రికెట్‌లో ప్రమాదాలు తగ్గించడానికి, ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం వంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ ఈ కంకషన్ రూల్ తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలనే నియమం పెట్టింది. అంతేకాకుండా కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. ఐసీసీ నియమం 1.2.7.3 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా సరిపోలే ఆటగాడిని బరిలోకి దించవచ్చు. అయితే ఈ అభ్యర్థనను మ్యాచ్ రిఫరీ ఆమోదించాలి. ఈ నిర్ణయం



కారణంగా కంకషన్ రిప్లేస్‌మెంట్ చేసే జట్టుకు ఎక్కువ ప్రయోజనం చేకూరకూడదు. అంటే బ్యాటర్ స్థానంలో బ్యాటర్, బౌలర్ స్థానంలో బౌలరే, ఆల్‌రౌండర్ స్థానంలో ఆల్‌రౌండనే ఆడించాలి. అయితే ఐసీసీ రూల్ 1.2.7.7 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయాన్ని అప్పీల్ చేసే అవకాశం ప్రత్యర్థి జట్టుకు ఉండదు. ఈ క్రమంలోనే మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్.. శివమ్ దూబే స్థానంలో హర్షిత్ రాణా ఆల్‌రౌండర్‌గా పరిగణించి కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌కు అనుమతించాడు. అయితే ఈ ఇద్దరూ సరిపోలే ఆటగాళ్లు కాదని ఈ ప్రపంచానికి మొత్తం తెలుసని, ఇది అన్యాయమని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. టీమిండియా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను వాడుకోవడం ఇదే తొలిసారి కాదు. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో జడేజా స్థానంలో చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

# అరుణ్ జైట్లీ స్టేడియంలో బయటపడ్డ భద్రతా వైఫల్యం

- కోహ్లీ కోసం మైదానంలోకి దూసుకొచ్చిన ఫ్యాన్స్?
- నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు



టీమ్‌ఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటం వల్ల దిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు పోటెత్తారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ, అతడిని చూసేందుకూ ఫ్యాన్స్ మైదానానికి భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో దిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత చర్యలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించింది. సెక్యూరిటీని దాటుకొని మ్యాచ్? మధ్యలో ముగ్గురు అభిమానులు విరాట్?వైపు మైదానంలోకి దూసుకొచ్చారు. శనివారం విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. కోహ్లీ పాదాలను తాకేందుకు యత్నించారు. తొలి రోజు ఆటలోనూ ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ భద్రత విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెండు సార్లు స్టార్ ప్లేయర్ విషయంలో భద్రతా వైఫల్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు? రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో దిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ తొలి ఇన్నింగ్స్?లో (6) సింగిల్ డిజిట్‌కే ఔటయ్యాడు. సంగ్వాన్ బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ బంతిని ఆడటంలో విఫలమైన కోహ్లీ వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి విఫలమైన స్టార్ బ్యాటర్ల తాజా జాబితాలో కోహ్లీ కూడా చేరిపోయాడు. ఇంతకుముందు రౌండ్ మ్యాచ్?లో రిషభ్ పంత్, రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కూడా రాణించలేకపోయారు.

# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది : సమంత



సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.



# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజు లు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.

# మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం



బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

# తంగలాన్‌కు అరుదైన అవకాశం




తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.



# రష్మిక డెడీకేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్దతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656